# బుల్లి కరిగి కరిగి

ఇవటూరి శ్రీనివాస్

''మీరు...? నువ్...? సుధాకర్ కదూ...?''

ఆశ్చర్యంగా అడిగాను..అడిగాననే కన్నా అరిచానంటే బావుంటుందేమో?

అవునన్నట్టు తలాడిస్తూ ప్రశ్నార్థకంగా చూసాడు.

''నేను...ప్రసాద్‌ని...గుర్తుపట్టలేదూ? మెరక వీధిలో వుండేది మా ఇల్లు...''

''హాయ్ ప్రసాద్! వాటె సర్‌ప్రయిజ్...? ఎన్నాళ్ళకి..? ఏం చేస్తున్నావ్? ఎక్కడున్నావ్?'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించేశాడు చెయ్యిపట్టుకు ఊపేస్తూ...

''ఇక్కడే నాంపల్లెలో హైయ్యర్ ఎడ్యుకేషన్ ఆఫీస్‌లో పనిచేస్తున్నా...! నువ్వూ...? తను పని చేసే స్టేట్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ పేరు చెప్పాక అన్నాడు...దానికి చీఫ్ సెక్రటరీని...''

''మైగాడ్...ఆ సుధాకర్ నువ్వేనా? తరచూ పేపర్లో చూస్తున్నా నీ పేరు..అయితే నువ్ అనుకున్నట్టే అయ్యేయెస్ ఆఫీసర్ అయ్యావన్నమాట...''

''అవును...'' అంటుంటే తన మాటల్లో కొంచెం గర్వం తొంగిచూసినట్టనిపించింది.

''కంగ్రాట్స్..! అనుకున్నది సాధించావ్...నాకు తెలుసు నువు సాధిస్తావని...మన బ్యాచ్‌లో అందరి కన్నా తెలివైన వాడివి నువ్వే!'' అంటూ పక్కకి చూసే సరికి, మా ఆవిడా పిల్లలూ నాకేసే అయోమయంగా చూస్తున్నారు...

సుధాకర్‌ని వాళ్ళకి పరిచయం చేస్తూ చెప్పాను మా అబ్బాయితో...

''చూశావా..! అంకుల్ అయ్యేయెస్ ఆఫీసర్...నువ్వు అంకులంత బాగా చదవాలి అలా అవ్వాలంటే...''

తన ఫ్యామిలీని పరిచయం చేసాడు సుధాకర్.

ఆ తర్వాత అంతా డిన్నర్ చేస్తుండగా అన్నాను...

''నాకిప్పటికీ మన చిన్నప్పటి రోజులు తలచుకుంటే ఎంత హాయిగా ఉంటుందో? సాయంత్రాలు చేలల్లో తిరగటం, ఊరవతల చెరువులో కలువపూలు కోయటం, పగలంతా కరణంగారి దొడ్లో గడ్డిమేటుపైన ఆడి, రావు దురదలకి ఏడవటం, తీర్థంలో రంగుల రాట్నం ఎక్కి తిరగటం, తెలుగు మాస్టారి పీరియడ్ ఎగ్గొట్టి సినిమాకి చెక్కెయ్యటం...'' అంటూ నేనింకా ఏదో చెప్పబోతూంటే మధ్యలోనే అడ్డుకున్నాడు.

''..మైగాడ్...నువ్ చాలా సెంటిమెంటల్‌గా వున్నావే...? వాట్ మాన్...?

ఇంటర్‌నెట్‌తో ప్రపంచమంతా స్పీడ్‌గా ముందుకు దూసుకుపోతూంటే నువ్వింకా ఆ పల్లెటూరి జీవితాన్ని గుర్తుచేసుకోవటం! అయ్ కాంట్ బిలీవిట్...అసల ప్పుడంత సిల్లీగా ఎలా బిహేవ్ చేసామా అని సిగ్గుగా వుంది...''

ఒక్కసారిగా షాక్ అయ్యాడు.

చిన్నప్పటి విషయాలు పెద్దయ్యాక తలచుకుంటే సిల్లీగా ఉండేమాట నిజమే కానీ, ఎందుకో సుధాకర్ మాటల్లో ఏదో అపశృతి దొర్లినట్లనిపించింది.. అందుకే ఇక ఆ విషయం పొడిగించడం ఇష్టం లేక మాట మార్చాను.

''అనుకోకుండా ఈ ఫంక్షన్‌కి వచ్చాను. మా ఆవిడకి పిన్నికూతురవుతుంటే పెళ్ళికూతురు...అసలు టైమ్ లేక మానేద్దామనుకున్నాను. కానీ తను పట్టుపట్ట డంతో వచ్చాను. తనకి థాంక్స్ చెప్పాలి. ఒక వేళ నేనిక్కడికి రాకపోయి ఉంటే నువ్ కనిపించే వాడివి కాదు. ఆ సుధాకర్ నువ్వేనని తెలిసేదీ కాదు...''

డిన్నర్ అయ్యాకా ఇంకాసేపు మాట్లాడుకున్నాకా, మా ఇంటి ఎడ్రస్ రాసిస్తూ చెప్పాను.

''వీలు చూసుకుని ఓసారి ఫ్యామిలీతో రా...''

''అన్నట్టు మర్చే పోయాను'' అంటూ సూట్ జేబు లోంచి విజిటింగ్ కార్డ్ తీసిచ్చి చెప్పాడు.

''జూబ్లీహిల్స్ రెండో వీధిలో కుడివైపు మూడో ఇల్లు. ఆ ఏరియాలో అదే పెద్ద ఇల్లు. చూడగానే గుర్తుపట్టచ్చు ఈజీగా..ఎవరినడిగినా చెపుతారు. వచ్చే ముందు ఓ సారి ఫోన్ చేసిరా...! ఒకే [illegible] కలుద్దాం''

మేం బయటికి వస్తుంటే అంది మా ఆవిడ [illegible]దిగా...

''మీ ఫ్రెండ్‌కి బాగా గర్వంలా ఉందే?''

''ఛ...అదేం లేదు...నీకెందుకో అలా అనిపి[illegible] ఉంటుంది. అసలు వాడెంత కష్టపడి పైకొచ్చా[illegible] తెలుసా? వాళ్ళ నాన్న ...'' అంటూ హఠాత్తుగా ఆ[illegible]పోయాను.

యస్...అసలిప్పటిదాకా తనకా విషయం గుర్తు[illegible] రానేలేదు... సుబ్బయ్య... ఎక్కడున్నాడు? ఎలా వున్నాడు?''

''ఒక్కనిముషం'' అంటూ వెనక్కి తిరిగిగాను. అప్పటికే కారెక్కబోతున్న సుధాకర్‌ని పిలుస్తూ గబ గబా అటు నడిచాను.

''అన్నట్టు సుధాకర్ ఇడ్లీ సుబ్బయ్య...ఐయామ్ సారీ మీనాన్నగారు ఎలావున్నారు? ఎక్కడున్నారు?''

''అక్కడే...కాకినాడలోనే ఉన్నాడు''

''చాలా రోజులైంది చూసి...వయసయిపోతోంది కదా! ఒక్కడూ అక్కడెందుకు..నీ దగ్గరికి తీసుకొచ్చెవలసింది'' అనేసాను, కొంచెం అతి చనువు తీసుకుంటున్నానేమో అనిపించినా...

''తీసుకొచ్చాను...అందరూ నన్నంటారనే ఇక్కడికి తీసుకొచ్చాను. కానీ ఎంత చెప్పినా ఇక్కడ ఉండనని వెళ్ళిపోయాడు. తనో మొండి మనిషి...అన్నీ తను చెప్పినట్టే జరగాలంటాడు. పైగా చాదస్తం..ప్రతీ దానికీ కోపం..ముసలాడయినా ఆ మొండితనం పోలేదు. అన్నిటికి తెగ అరిచేవాడు. పోన్లే పెద్దతనం కదా అని అన్నీ ఓర్చుకున్నాను. అయినా కూడా ఓ నెలరోజులుండి ఇక్కడ ఉండలేనని వెళ్ళిపోయాడు. సరేలే...ఉంటామరి..'' అంటూ కారెక్కి స్టార్ట్ చేసి పోనిచ్చాడు.

ఎందుకో తండ్రి గురించి మాట్లాడుతుంటే తన మొహంలో ఫీలింగ్స్ మారినట్టనిపించింది.

మేం ఇంటికొచ్చాక పడుకొంటుండగా అన్నాను మా ఆవిడతో...

'' ఆ సూట్.., గోల్డ్‌ఫ్రేమ్ కళ్ళజోడూ, వేళ్ళకి ఉంగరాలూ...అయ్యేయెస్ ఠీవి కొట్టొచ్చినట్టు కనపడుతోంది కదూ సుధాకర్‌లో...?''

''అవును...పిల్లలతో సహా ఆ కుటుంబం అందరిలోనూ ఐశ్వర్యం ఉట్టిపడుతోంది. అసలు వాళ్ళావిడ కట్టుకున్న చీర ఖరీదే అయిదారువేల పైచిలుకు ఉంటుంది...''

చిన్నగా నవ్వి చెప్పాను.

''మొత్తానికి నీ ఆడబుద్ధి పోనిచ్చుకున్నావ్ కాదు...''


''పోకపోతే పోనీండి కానీ...మీరైనా చెప్పండి.. మీ ఫ్రెండ్ తీరు మాత్రం నాకు నచ్చలేదెందుకో... అతని ప్రవర్తనలో అతిశయం కొట్టొచ్చినట్టు కనపడుతోంది...''

"సర్లే ఊరుకో...అయ్యేయెస్ ఆఫీసరన్నాకా ఆ మాత్రం దర్పం ఉండద్దూ!" అని కసురుకున్నానే కానీ తనన్న మాటల్లో నిజం లేకపోలేదని నాకూ తెలుసు.

సుబ్బయ్య రావటం, ఉండలేనని వెళ్ళిపోవటం నిజమైతే అయి ఉండచ్చు కానీ అతని గురించి సుధాకర్ చెప్పిన మిగతా విషయాలు మాత్రం నమ్మ దగ్గవిగా అనిపించలేదు...ఎందుకంటే సుబ్బయ్య గురించి నాకు బాగా తెలుసు...బా...గా...

సుబ్బయ్య..ఇంకా కరెక్టుగా చెప్పాలంటే ఇడ్లీసుబ్బయ్య. పదేళ్ళ క్రితం కాకినాడలో మూడొంతులు పైగా ఇళ్ళలో రోజూ పొద్దున్నే తలచుకునే పేరది. సుబ్బయ్య వాళ్ళనెంతలా ప్రభావితం చేశాడంటే ఇళ్ళలో ఏ టిఫిన్ చేసినా, "అబ్బే నూనె ఇంకాస్త తగ్గించాలి" అనో, "ఉల్లిపాయ ముక్కలింకా దట్టించాలి" అనో పెదవి విరిచేసి... "ఇదే సుబ్బయ్యయితేనా..." అని అందుకునేవాడు.

"ఆపేరు తలవందే ఏదీ నోట్లో పెట్టుకోటం చూడలేదు వదినా!" అనీ, "ఆడవాళ్ళం మనకు తెలీని విద్య ఆ సుబ్బయ్య చేతిలో ఏముందో పిన్నీ?" అనీ బుగ్గలు నొక్కుకునే



వారు అమ్మలక్కలు.

'ఆల్ రోడ్స్ లీడ్స్ టు రోమ్' అన్నట్టుగా రోజూ పొద్దున్నే కాకినాడ వీధులన్నీ అక్కడికే దారి తీసేవి. నిజానికదో చిన్న పెంకుటిల్లు. విశాలమైన అరుగుల పైన బల్లలూ, కుర్చీలూ వేసి ఉండేవి. సీటు దొరకని చాలా మంది నుంచునే తినేవారు.

ఆరుబయట గాడిపొయ్యి పైన ఓ వైపు ఇడ్లీ పాత్ర, ఇంకోవైపు పెద్ద పెనం, మధ్యలో పెద్ద మూకుడులో మరుగుతున్న నూనె, పక్కనే టేబుల్‌పైన ఓ కళాయిలో ఉప్మా, రెండు పెద్ద గిన్నెల్లో చట్నీలూ, చిన్న చిన్న ముక్కలుగా తరిగిన అరిటాకులూ, ప్లేట్లూ ఇదీ అక్కడ కనబడే దృశ్యం స్థూలంగా.

ఇడ్లీ ప్లేట్లలో పిండివేసి మూతపెట్టి, పెనం మీద పెసరట్టు వేసి, వత్తి రెడీగా పెట్టుకున్న పూరీలు నూనెలో వేసి, పెసరట్టు చుట్టూ నూనె వేసి, పైన ఉల్లిపాయ, అల్లం ముక్కలతో పాటు వేయించిన జీలకఱ్ఱ చల్లి ఆ వెంటనే ఇటు నూనెలో పూరీలు అటూ ఇటూ తిప్పి పొంగించి బయటకు తీసి, పెసరట్టు అట్లకాడతో చుట్టూ పైకి లేపుతూ, మధ్యలో చేత్తో గుడ్డతో ఇడ్లీ పాత్ర మూత తీసి చూసి, ప్లేట్లలో అరిటాకు ముక్కలేసి, నూనె ఓడిన పూరీలు అందులోకి తీసి, కూరవేసి ఇచ్చి ఈలోగా కాలి రెడీగా ఉన్న పెసరట్టు అట్లకాడతో చుట్టూ పైకి లేపుతూ, కూరవేసి ఇచ్చి ఈలోగా కాలి రెడీగా వున్న పెసరట్టుపైన ఉప్మావేసి మడతపెట్టి ప్లేటులోకి తీసి...ఇలా ఇన్ని విన్యాసాలు ఒకసారి చేసేవాడు సుబ్బయ్య స్వయంగా...

తల్లి చిన్నప్పుడే పోతే అన్నీ తనే అయి పెంచాడు అప్పటినుంచీ సుధాకర్‌ని. 'ఎలాగైనా అడ్ని బాగా చదివించి గొప్పోన్ని చేయాలయ్యా' అనేవాడు ఎవ్వరైనా కొడుకు ప్రస్తావన తెస్తే.

అందుకే హోటల్లో సాయానికి కూడా వేరే పిల్లాడ్ని పెట్టుకున్నాడే కానీ సుధాకర్‌ని ఆ ఛాయలకి కూడా రానిచ్చేవాడు కాదు.

మా ఇంటికి చుట్టాలెవరొచ్చినా సుబ్బయ్య హోటల్ టిఫిన్ రోజూ తప్పనిసరి. నేను టిఫిన్ చేయటానికి వెళ్ళినప్పుడల్లా, అందరినీ ఆపి ముందు నాకు కావలసినవి పార్సిల్ చేసి ఇచ్చేవాడు. ఈ లోగా ఓ ప్లేటులో వేడి వేడి ఇడ్లీలు పెట్టిచ్చి తినమనేవాడు. నేను మొహమాటపడుతుంటే. "మా అబ్బాయి స్నేహితుడివి అంటే నాకు అబ్బాయిలాంటి వాడివే. నేను పెడితే వద్దనకూడదు" అనేవాడు. దాంతో తినక తప్పేది కాదు. నాకు పెట్టిన టిఫిన్‌కి డబ్బులు తీసుకోమంటే నవ్వుతూ తల అడ్డంగా ఊపేవాడు.

మా నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అవటంతో, నా ఇంటర్ అవ్వగానే విజయవాడ వెళ్ళి పోయాము మేము. ఆ తర్వాత మూడేళ్ళకి ఓ సారి ఏదో పనిమీద కాకినాడ వెళ్ళినప్పుడు సుధాకర్ ఉన్నాడేమో కలుద్దామని వెళ్ళాను.

హోటల్ రూపురేఖలు కొంచెం మారాయి. ఇంటి ముందు రేకు షెడ్ వేసి బల్లలూ, కుర్చీలూ వేసారు.

సుధాకర్ హైదరాబాద్‌లో సివిల్‌సర్వీస్ కోచింగ్‌లో చేరాడని చెప్పాడు సుబ్బయ్య.

"నెలకు వెయ్యిరూపాయలు పంపుతున్నా బాబూ! ఆ పట్నంలో ఎలా బతుకుతున్నాడో ఏమో?" అన్నాడు దిగాలుగా. వయసు తెచ్చిన మార్పు స్పష్టంగా తెలుస్తోంది తనలో. మనిషిలో ఇదివరకటి ఉత్సాహం తగ్గినట్టనిపించింది.

"ఫరవాలేదులే, సుధాకర్ గురించి మనకు తెలీదూ? అయినా ఇక్కడ నువ్వెంత కష్టపడితే తనక్కడ చదువుకోగలుగుతున్నాడో వాడికి మాత్రం తెలీదూ? జాగ్రత్తగానే ఉంటాడులే. రేపు వాడు అయ్యేయెస్ అయితే మనమంతా వాడిగురించే చెప్పుకుంటాం. అప్పుడు నువ్‌కూడా ఇదంతా మానేసి వాడి దగ్గరికి వెళ్ళిపోవచ్చు"

"నేనా..?" అన్నాడు నవ్వుతూ.

"అవును..ఏం..? నీకు మాత్రం ఇంకెవరున్నారు? ఎప్పటికయినా నువ్ వాడిదగ్గరికి వెళ్ళాల్సిన వాడివేగా?" అన్నాను.

నోట్లో చుట్ట బయటపడేస్తూ, "లేదు బాబూ. ఇక్కడ పుట్టి ఇక్కడే పెరిగిన వాణ్ణి. ఈ ఊరు వదిలి ఇంకెక్కడో ఉండలేను..." అన్నాడు.

ఆ వయసులో ఉండే అందరూ అనేమాటే తనూ అన్నాడనిపించింది.

ఆ తర్వాత మళ్ళీ నేను కాకినాడ వెళ్ళాల్సిన అవసరం రాలేదు. నాకు ఉద్యోగం దొరికి హైదరాబాద్ పోస్టింగ్ అవటంతో ఫ్యామిలీ షిఫ్ట్ చేసాను. మళ్ళీ ఇన్నాళ్ళకి ఇప్పుడు

## ట్వింకిల్‌తో ముచ్చట్లు



ట్వింకిల్‌ఖన్నా, ట్వింకిల్‌ఖన్నా! ఓ చిన్న ఇంటర్వ్యూ ఇచ్చుకోవా? అంటే.. ఓ.కే. అనేసింది.

ఏంటీ! అక్షయ్ ఈమధ్య మళ్ళీ నువ్వు పిలుస్తున్నావని స్టేట్‌మెంట్స్ ఇస్తున్నాడు?

★ నేనేం పిలవటంలేదు.

ఏంటి కథ! ఫిరోజ్ నడియడ్‌వాలా సినిమాలో ఛాన్స్ కొట్టేశావట?

★ అయితే మీకేంటి?

సరే.. సరే..

గోవిందా ఏమంటున్నాడు?

★ నా పెర్సనల్ అది...

ఏవిటో! చెప్తానని ఒక్కటీ సరిగ్గా చెప్పదు. అయినా మనకి తెలియకపోతేగా!

## టాబూ కోరికలు


★ ఈమధ్య టాబూకి పెళ్ళి చేసేసుకుని, హాయిగా పిల్లల్ని కంటూ పోవాలని తెగ కోరికగా ఉందిట. (మరింకేం! ఆల్ ది బెస్ట్)

★ డైటింగ్‌తో పెద్ద ప్రోబ్లెం అయిపోయింది. ఎంత డబ్బున్నా ఏం తినలేం. తెగ ఆకలిగా వుంటోంది. (బాడీ మెయిన్‌టైన్ చెయ్యాలిగా)

★ వెన్నెల్లో డాబామీద కూర్చొని గిటార్ వాయించాలని వుంది. ఎప్పుడు తీరిక దొరుకుతుందో?

★ ఈమధ్య నా కాస్ట్యూమ్స్ బావుంటున్నాయని అందరూ తెగ మెచ్చుకుంటున్నారు. అందుకే అన్నీ లాస్‌ఏంజల్స్ నుండే తెప్పిస్తున్నాను. (మరీ బడాయి కబుర్లు)

- విరాజి




సుధాకర్ కలిసాడు.

ఎందుకో కళ్ళు తెరిచి నాకేసి చూసి, ''మీరింకా పడుకోలేదూ? ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. పన్నెండు దాటింది. పడుకోండి'' అంది మా ఆవిడ.

'ఊ' అంటూ కళ్ళు మూసుకున్నాను.

• • •

''చిన్న హెల్ప్ చెయ్యాలి గురూ!'' అన్నాడు మా కొలీగ్ ఆరోజు నేను ఆఫీస్‌కి వెళ్ళగానే.

ఏమిటన్నట్టు చూసాను.

''కాకినాడ ఇన్‌స్పెక్షన్ పడింది నాకు. ఈ రాత్రి బయలుదేరడానికి రిజర్వేషన్ కూడా చేయించుకున్నాను. తీరా ఇప్పుడేమో మా మావగారికి సీరియస్‌గా ఉందని టెలిగ్రాం వచ్చింది. మా ఫ్యామిలీని తీసుకుని అర్జంటుగా వెళ్ళాలి. కాస్త ఈ ఒక్కసారికీ నా బదులు నువ్వెళ్ళు. నువ్ ఊ అంటే మన ఆఫీసర్‌తో నేను మాట్లాడతాను. ప్లీజ్..''

నేను కాకినాడ చూసి దాదాపు తొమ్మిదేళ్ళు దాటింది. ఎంతైనా పుట్టి పెరిగిన ఊరు. అందుకే చెప్పాను పెద్దగా ఆలోచించుకోకుండానే.

''సరే...''

• • •

కాకినాడలో మా ఆఫీస్‌లో ఇన్‌స్పెక్షన్ అయిపోగానే బయటకొచ్చి ఆటో ఎక్కి చెప్పాను ఎక్కడికెళ్ళాలో.

ఆటో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కవీధిలోకి తిరిగాక చెప్పాను 'ఆ ముందు కుళాయి దగ్గర ఆపు' అని.

ఆటో దిగగానే ఎదురుగా చూసి నివ్వెరపోయాను. ఇది వరకు సుబ్బయ్య హోటల్ ఉండే చోట పెద్ద రెండంతస్థుల భవనం వెలిసింది. నేనేమైనా పొరపాటు పడ్డానేమోనని ఓ సారి చుట్టూ చూసాను.

ఊహు.. ఖచ్చితంగా అదే చోటు.

ఎదురుగా ఉన్న కిళ్ళీషాపుకేసి నడిచాను.

''బాబూ! ఇక్కడ సుబ్బయ్య హోటల్ ఉండాలి కదా?'' అని మాత్రం అని ఆ తర్వాత ఏమనాలో తెలీక ఆగిపోయాను.

''ఓ... ఇడ్లీ సుబ్బయ్యా? ఆరేళ్ళ క్రితమే ఇల్లమ్మేసి వెళ్ళిపోయాడుగా?''

''అవేంశాడా?'' అన్నాను ఆశ్చర్యంగా.

''అవును'' అని చెప్పి ఆ షాపు కుర్రాడు మళ్ళీ తన పనిలో మునిగిపోయాడు.

నేనో క్షణం ఆగి మళ్ళీ అడిగాను.

''మరి.. ఇల్లమ్మేసి ఎక్కడికెళ్ళాడో తెలుసా?''

''తెలీదు సార్, కానీ ఈమధ్య సర్పవరం జంక్షన్ దగ్గర హోటల్ నడుపుతున్నాడన్నారు ఎవరో''

నేనింకేదో అడగబోయి ఆ ప్రయత్నం విరమించుకుని వెనక్కి నడిచాను.

బస్‌మీద పావుగంట పట్టింది సర్పవరం జంక్షన్‌కి. టస్టాప్‌లో ఓ షాపులో అడిగి అతను చూపించిన వేపు నడిచాను.

చిన్న తాటాకు పాక అది.

''బావున్నావా సుబ్బయ్యా?'' అన్నాను లోపలకి నడుస్తూ.

''ఎవరూ?'' అంటూ వెనక్కి తిరిగి చూసి ఓ క్షణం అలాగే నుంచుండి పోయాడు. 'నువ్వా?' అంటూ చేతులు పట్టేసుకున్నాడు వెంటనే.

''బాగున్నావా బాబూ''

''నేను బానే ఉన్నాను కానీ నీ సంగతి చెప్పు. ఇక్కడికెప్పుడొచ్చావ్? అసలా ఇల్లెందుకు అమ్మేసావ్? ఇవన్నీ సరే, సుధాకర్ పెళ్ళి చేసావ్ కదా! కనీసం కార్డయినా వెయ్యలేదే..?'' అన్నాను నిష్ఠూరంగా కుర్చీలో కూర్చుంటూ.

నెమ్మదిగా జేబులోంచి అగిపెట్టె తీసి చుట్ట వెలిగించుకుని నవ్వి అన్నాడు.

''నీకెలా తెలిసింది? అయినా నాకు తెలిస్తేగా ఎవర్నయినా పిలవగలిగేది?

''...అంటే?

''అవును...పెళ్ళయిన నాలుగు నెలలకి నాకు తెలిసింది''

మళ్ళీ నేనే మాట్లాడాను.

''నేనిప్పుడు హైదరాబాద్‌లోనే ఉంటున్నాను. క్రితం నెల సుధాకర్, మీ కోడలు కనిపించారు. నువ్వక్కడ ఉండనని వచ్చేసావని చెప్పాడు. కానీ, మరి ఇల్లెందుకు అమ్మేశావ్...ఈ గుడిసెలోకి ఎందుకొచ్చావ్..?

''మోసపోయా బాబూ! అన్నాడు భావరహితంగా...

నాకేం మాట్లాడాలో అర్థం కాలేదు. మళ్ళీ తనే..

''ఇల్లు అమ్మేశాకనే హైదరాబాద్ వెళ్ళాను. ఇప్పటిమాట కాదది, దాదాపు అయిదారేళ్ళ క్రితం...ఆడు అయ్యేయెస్ కాకముందు సంగతి. ఓ రోజు ఇద్దరూ ఇక్కడికి వచ్చారు. అక్కడ స్నేహితులతో కలిసి యాపారం చేద్దామనుకుంటున్నాననీ, దానికి డబ్బు కావాలనీ, అందుకే ఇల్లు అమ్మేసి తమతో వచ్చేసి ఉండమన్నారు. మొదట్లో నేను ఒప్పుకోలేదు. ఇల్లు అమ్మననీ, ఊరొదిలి ఎక్కడికీ రాననీ అన్నాను. ఓ రోజు బాగా గొడవ చేసాడు. ఇల్లమ్మకపోతే ఇక్కడికి రావటం ఇదే ఆఖరిసారి అని బెదిరించాడు. ఆ అమ్మాయికూడా, 'ఒక్కడివీ ఇక్కడెలా ఉంటావ్..అంతా కలిసి ఉందాం' అని

నమ్మబలికింది. అడి చిన్నప్పటినుంచీ నేనేం చేసినా అడికోసమే చేసాను. అందుకే వద్దనుకుంటూనే తప్పుచేసాను. ఇల్లు అమ్మేసి ఈ ఊరొదిలి వెళ్తుంటే ఎక్కెక్కి ఏడ్చాను. డబ్బంతా అడి చేతిలోనే పెట్టాను. ఓ నెలరోజుల దాకా అంతా బానే ఉంది. ఆ తర్వాతే అసలు రంగులు బయటపడ్డాయి''

ఇద్దరూ బయటికి వెళ్ళిపోయేవారు. రాత్రి పది దాటాక కానీ వచ్చేవాళ్ళు కాదు. వచ్చాక కూడా ఏమీ మాట్లాడకుండా తిని పడుకునేవాళ్ళు. నాకు ఒక్కడికీ ఏం తోచేది కాదు.

''మీరు వంట బాగా చేస్తారట కదా! కాస్త చేయ కూడదూ..మీకూ కాలక్షేపంగా ఉంటుంది'' అంది ఓరోజు. కాస్త బాధనిపించినా బయటపెట్టకుండా సరేనన్నాను. సెలవు రోజుల్లో ఇంటికి ఎవరెవరో స్నేహితులు వచ్చేవారు. అందరికీ టిఫిన్లు, కాఫీలు చేసి తెమ్మనేవారు.

ఓ క్షణం ఆగి మళ్ళీ చెప్పడం మొదలెట్టాడు.

'' ఆఖరికి ఓ రోజు నా కోడలేమందో తెలుసా బాబూ! వాళ్ళ స్నేహితురాలి ఇంట్లో ఏదో శుభ కార్యం ఉందిట. నేనైతే టిఫిన్లు బాగా చేస్తానని ఆవిడ అడిగితే తప్పకుండా నన్ను పంపిస్తానని మాటిచ్చిందట...'' అంటున్న సుబ్బయ్య కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

''...తట్టుకోలేక పోయాను...ఎదురు తిరి గాను...వెళ్ళనన్నాను...అంతే! అప్పట్నించీ నన్ను పురుగులా చూడటం మొదలెట్టారు. నాకు వేరే ఆధారం లేదు కనుక చచ్చినట్టు వాళ్ళమాట వింటా నని వాళ్ళ నమ్మకం. కనీసం ఆప్యాయంగా పలక రించే వాళ్ళు లేక అల్లాడిపోయాను. ఇక భరించ లేక ఓరోజు రాత్రి బయటపడి రైలెక్కేసాను. జన్మ ఇచ్చి పెంచిన ఊరే నన్ను ఆదరించింది మళ్ళీ. తెలుసున్న ఒకతను హోటల్ మూసేసి రాజమండ్రి వెళ్ళిపోతూ నాకీ హోటల్ అద్దెకిచ్చాడు. ఇంకొ కయ్య బ్యాంక్‌లో అప్పు ఇప్పించాడు''

చెప్పటం ఆపి చిన్నగా నవ్వాడు సుబ్బయ్య. ఈసారి మాత్రం ఆ నవ్వులో ఆనందం .

''మళ్ళీ మామూలే..పొద్దున్నే సుబ్బయ్య... 'రెండు వేడిడ్లీ', 'ఉల్లిపాయలు బాగా తగిలించి ఓ పెసరట్టు దంచు' ఇవే అరుపులతో నాకు రోజు మొదలవుతుంది. ఆ అరుపులే నాకు ఊపిరి..''

నేను కాసేపేమీ మాట్లాడలేదు. తర్వాత అన్నాను.

''కానీ...కానీ...ఇలా ఎన్నాళ్ళు? వయసు మీద పడిపోతుంటే ఒక్కడివీ ఎన్నాళ్ళిలా చేసుకోగలవ్?

''సాగినన్నాళ్ళు బాబూ..ఒంట్లో ఓపికున్నా న్నాళ్ళు...నాకు తెలిసిన విద్య ఇదొక్కటే కదా! నేను రోడ్డున పడి అడుక్కోకుండా కాపాడింది ఈ విద్యే. ఏ బంధాలూ లేకుండా నా కోసమే బతకటంలో ఎంత ఆనందం ఉందో ఇప్పుడే తెలుసుకుం టున్నా. భగవంతుణ్ని నేను కోరుకునేది ఒక్కటే. కాళ్ళూ చేతులూ పడిపోయి మంచానపడి బాధ పడి, ఇంకెవరినీ బాధపెట్టకుండా, హఠాత్తుగా పెనం మీంచి పెసరట్టు తీస్తూనో, పొయ్యిమీంచి ఇడ్లీ పాత్ర దించుతూనో చచ్చిపోవాలి'' అంటూ పైకి లేచాడు.

వేడి వేడిగా నాలుగిడ్లీలు ప్లేటులో వేసి, చట్నీ వేసి తెచ్చిస్తూ ''చల్లారిపోతాయి త్వరగా తిను బాబూ!'' అన్నాడు.

''వద్దు సుబ్బయ్యా! నాకు తినాలనిపించడం లేదు'' అంటూ ఇంకేదో అనబోతూంటే ''ఇంత దూరం నన్ను వెతుక్కుంటూ వచ్చావ్..వద్దంటే నామీద ఒట్టే'' న్నాడు.

నేను తింటూంటే నవ్వుతూ చెప్పాడు.

''వయసు మీద పడిపోతోంది. అప్పటి ఓపిక ఉండట్లేదు. బహుశా ఇదివరకంత రుచిగా లేవేమో?''

నాకు మాత్రం ఎందుకో వాటి రుచి రెట్టింపయిన ట్టనిపించింది.

వచ్చే ముందు నా ఎడ్రస్ రాసిస్తూ చెప్పాను.

''నీకెప్పుడు ఏ అవసరం వచ్చినా నేనున్నానని మర్చిపోకు. ఈ ఎడ్రస్‌కి లెటర్ రాయి''

• • •

నేను ప్రొద్దున్నే రైలుదిగి ఇంటికొచ్చే సరికి మా వాడు తెలుగు పుస్తకంలో పద్యమేదో బట్టీ పడుతు న్నాడు.

నేనేదో అనేలోపు మా ఆవిడ అందుకుంది.

''అరగంట నుంచీ అదే పద్యం చదువుతు న్నావ్...ఇంకా రాలేదా? ఎన్నిసార్లు చెప్పినా శ్రద్ధగా చదవట్లేదు నువ్. మొన్న ఫంక్షన్‌లో నాన్న వాళ్ళ అయ్యేయెస్ ఫ్రెండ్‌ని పరిచయం చేస్తూ నీకేం చెప్పారో మర్చిపోయావా! ఆ అంకులంత గొప్పవా డివి కావాలంటే ఆయనంత బాగా చదవాలి నువ్ కూడా!''

''...వద్దు వాడు సుధాకర్ అంత గొప్పవాడు అవ్వక్కర్లేదు. అలా కోరుకోకు. నాలా మామూలు గుమస్తాగా అయినా చాలు వాడు''

మా ఆవిడ ఏమీ అర్థం కాక అయోమయంగా చూస్తోంది.

ఈ లోగా మావాడు రెట్టించిన ఉత్సాహంతో మళ్ళీ చదవడం మొదలె ట్టాడాపద్యం.

''...బుజ్జి కరిగి కరిగి బొజ్జిగా మారెరా... విశ్వదా భిరామ వినుర వేమా...''

★

## అలవాటు



''మరో పదేళ్ళదాకా మీరు అష్టదరిద్రం అనుభవిస్తారు.'' సుబ్బారావు జాతకాన్ని పరిశీలించి చెప్పాడు జ్యోతిష్కుడు.

''ఆ తర్వాత?'' టెన్షన్‌గా అడిగాడు సుబ్బారావు.

''ఆ తర్వాత మీరు దానికి అలవాటు పడిపోతారు'' తాపీగా చెప్పాడు జ్యోతిష్కుడు.

## ప్రజాసేవ

''మీరు పదవిలో కొచ్చిన ఈ నాలుగేళ్ళలో ఏ ఏ అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టారు?'' అడిగాడు విలేకరి ఓ మంత్రిగారిని.

''మాకంత తీరిక ఎక్కడయ్యా? రిబ్బను కటింగులనీ, ఓపెనింగ్‌లనీ, శంకుస్థాపనలనీ, మీటింగులనీ మమ్మల్ని పిలుస్తుంటారు. టైమంతా దీనికే సరిపోతుంటే, ఇక ప్రజా సేవ ఎక్కడ చేస్తాం?'' చెప్పారు మంత్రిగారు.

\- సింధు

## అప్పు?

''సుజాతతో స్నేహం మానేశావా? ఎందుకని?''

''ఇందమ్మా అంటే అందమ్మా అన్నట్లుగా వుంటేనే స్నేహం. తను కందిపప్పు, కాఫీపొడి ఇలాంటివేం అప్పడి గినా నేను కాదనకుండా ఇస్తుంటానా?''

''ఇస్తుంటావు. అయితే?''

''అమధ్య ఒకసారి మా ఆయనకి జ్వరంగా వుండి వంట చెయ్యడానికి వాళ్ళాయన్ని పంపమంటే 'నో' అనే సిందా రాస్కెల్!''

## ప్రయోజకత్వం

''మీ అబ్బాయి చిన్నప్పుడు తిక్క తిక్కగా వాగుతూ, పిచ్చి పిచ్చి పనులన్నీ చేస్తుండేవాడుగా? ఎందుకూ కొరకా కుండా పోతాడనుకునేవాళ్ళంతా. ఇప్పుడేం చేస్తున్నాడు?''

''వాడికేం? ఎంచక్కా లక్షలు సంపాదిస్తున్నాడు టీవీలో డైలీ సీరియల్స్ తీస్తూ!''

**-సుజీవన** (వారాసిగూడ)

